## క్లుప్తంగా

### పాడిచేడు వాసికి డాక్టరేట్


మత్స్యగిరి

మోత్కూరు : యాదాద్రి భువనగిరి జిల్లాలోని వంగపల్లి స్వామి వివేకానంద ఫార్మసీ కళాశాలలో పనిచేస్తున్న అసోసియేట్ ప్రొఫెసర్, లెంకలపల్లి మత్స్యగిరి శుక్రవారం మేవార్ యూనివర్సిటీ, రాజస్థాన్ నుంచి డాక్టరేట్ అందుకున్నారు. అతను సమర్పించిన పరిశోధన వ్యాసం ఫార్ములేషన్ అండ్ ఎవాల్యుయేషన్ ఆఫ్ గ్యాస్ట్రో రీటెంటివ్ ఫ్లోటింగ్ మైక్రోబెలూన్స్ ఫర్ ది సెలెక్టెడ్ డ్రగ్స్ యూనివర్సిటీ ద్వారా ఆమోదం పొందింది. ఈ పరిశోధన 2016లో యూనివర్సిటీ ప్రొఫెసర్ డాక్టర్ కౌశల్ కేచంద్రుల్, డాక్టర్ బొంత విజయకుమార్ పర్యవేక్షణలో 2023లో సమర్పించారు. డాక్టరేట్ అందుకున్న సందర్భంగా కుటుంబ సభ్యులు, మిత్రులు, కళాశాల ప్రిన్సిపాల్, తోటి అధ్యాపకులు అభినందనలు తెలిపారు.

### బీఆర్ఎస్‌లో చేరిక


రామన్నపేట : పార్టీలో చేరిన వారికి కండువా కప్పుతున్న చిరుమర్తి లింగయ్య

**రామన్నపేట** : పట్టణానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు మిర్యాల మల్లేశం శుక్రవారం ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు గొరిగె నర్సింహ, వేమవరపు సుధీర్‌బాబు, పట్టణ అధ్యక్షుడు పోతరాజు సాయి,నాయకులు బందెల రాములు, సాల్వేరు అశోక్, గోదాసు ప్రవీన్, ఈతాకుల రాజు, జాడ సంతోష్, శంకరయ్య, అంజయ్య, కల్లూరి నరేష్, అమరేందర్ పాల్గొన్నారు.

**సంస్థాన్ నారాయణపురం:** బీజేపీ మండల అధ్యక్షుడు జక్కలి విక్రం శుక్రవారం హైదారాబాద్‌లోని తెలంగాణ భవనంలో బీ ఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల ఉపాధ్యక్షుడు పరదేశి, వెంకటేశం, సురేష్‌కుమార్, వెంకటేష్, లింగస్వామి పాల్గొన్నారు.

**చౌటుప్పల్** : చౌటుప్పల్ మాజీ జెడ్పీటీసీ పెద్దిటి బుచ్చిరెడ్డి శుక్రవారం మంత్రి కేటీఆర్, బీఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. అదే విధంగా మండల పరిధిలోని అల్లాపురం, ధర్మోజిగూడెం గ్రామాల సర్పంచ్‌లు కొలను శ్రీనివాస్‌రెడ్డి, చిన్నం లావణ్యమల్లేష్‌లు బీఆర్ఎస్‌లో చేరారు.

### బీఆర్ఎస్‌కు రాజీనామా

**రామన్నపేట** : రామన్నపేట జెడ్పీటీసీ పున్న లక్ష్మీజగన్‌మోహన్ దంపతులు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మందడి ఉదయ్‌రెడ్డి శుక్రవారం ఆ పార్టీకి రాజీనామా చేశారు. త్వరలో తమ కార్యచరణను ప్రకటిస్తామని తెలిపారు.

### నష్టపరిహారం చెల్లించాలి

**భువనగిరి రూరల్** : బస్వాపురం భూ నిర్వాసితులకు నష్టపరిహారం చెల్లించాలని భూ నిర్వాసిత జేఏసీ కన్వీనర్ వల్దాస్ రాజ్ కాలభైరవ అన్నారు. బస్వాపురం ప్రాజెక్టు కట్టపై బీఎన్ తిమ్మాపురం గ్రామ భూ నిర్వాసితులు చేపట్టిన ధర్నా శుక్రవారం కొనసాగింది. కార్యక్రమంలో నవీన్, మహేష్, శ్రీను, మల్లేష్, నరేష్, ఆంజనేయులు, సాయికుమార్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### పలువురికి ఆర్థికసాయం అందజేత

**గుండాల** : మండలంలోని మాసాన్‌పల్లి గ్రామానికి చెందిన పాలడుగు మహేష్ ఇటీవల మృతి చెందాడు. ఆ గ్రామ యువకులు సమకూర్చిన రూ.51 వేలను శుక్రవారం మృతుడి కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో రంజిత్‌రెడ్డి, నరేష్, నర్సయ్య, చిన్న యాదగిరి, వై.వెంకట్‌రెడ్డి, ఎల్.నవీన్, తిరుపతి, రాజు, రాజేష్ పాల్గొన్నారు.

**భువనగిరి రూరల్** : మండలంలోని పచర్లబొడు తండా కు చెందిన కునుసోజు వెంకటేష్ భజన్ కుమారుడు అనారోగ్యంతో బాధపడుతున్నాడు. శుక్రవారం రెడ్డి నాయక్ తండాకు చెందిన యువకులు రూ. 20 వేల ఆర్థికసాయాన్ని అందజేశారు.

**మోత్కూరు** : మండలంలోని పాలడుగు గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పోతులూరాచారి మృతి చెందాడు. శుక్రవారం కాంగ్రెస్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఆయన మృతుదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. అనంతరం రూ.16500 ఆర్థికసాయం అందజేశారు. అదేవిధంగా సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం ఆధ్వర్యంలో నివాళులర్పించారు. రూ.13 వేల ఆర్థికసాయం అందించారు. ఈ కార్యక్రమంలో సుశ్రుత వైద్యుల సంఘం మండల అధ్యక్షుడు అశోక్, నరసింహ గౌడ్, లక్ష్మణాచారి, భిక్షం, నవీన్‌రెడ్డి, భిక్షం, పాండరి, రమేష్, యుగంధర్, వెంకన్న, వెంకటయ్య, సర్పంచ్ యాదయ్య, మాజీ సర్పంచ్ బొక్క రోషిరెడ్డి, నర్సయ్య, వీరయ్య, ఉప సర్పంచ్ ఎడ్ల భగవంతు పాల్గొన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని కొండాపురం గ్రామానికి చెందిన బండారు ఉప్పలయ్య ఇటీవల మృతి చెందాడు.ఆరాధ్య ఫౌండేషన్ చైర్మన్ తాడోజు వాణి శ్రీకాంత్ రాజ్ శుక్రవారం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.5000 ఆర్థిక సాయం అందజేశారు. అనంతరం జామచెట్లబావి వద్ద ఫౌండేషన్ సభ్యుడు సోమరాములును పరామర్శించి రూ.3000 అందజేశారు. కార్యక్రమంలో వెంకటేశ్వర్లు, జహంగీర్, నర్సింహ, సోంబాబు, యాకయ్య, ఉపేందర్ పాల్గొన్నారు.

# నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం

- భువనగిరిలో నిల్, ఆలేరులో రెండు నామినేషన్లు దాఖలు
- ఆర్ఓ కార్యాలయం వద్ద భారీ బందోబస్తు

**భువనగిరి** : అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా శుక్రవారం నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమైంది. భువనగిరి ఆర్డీఓ కార్యాలయంలో నామినేషన్ స్వీకరణ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు.నామినేషన్ కేంద్రం వద్ద భారీ పోలీస్ బందో బస్తు ఏర్పాటు చేశారు. 100 మీటర్ల దూరంలో నామినేషన్ల వేసే వారికి వెంట వచ్చే వారిని అక్కడే నిలిపివే విధంగా బారీ కేడ్లను ఏర్పాటు చేశారు. కాగా మొదటి రోజు ఒక్క నామినేషన్ కూడా దాఖలు కాలేదని ఆర్వో అమరేందర్ తెలిపారు.

**యాదగిరిగుట్ట:** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు నోటిఫికేషన్‌ను విడుదలైన నేపథ్యంలో శుక్రవారం నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమైంది. ఆలేరులో మొదటి రోజు రెండు నామినేషన్లు వచ్చినట్లు రిటర్నింగ్ అధికారి వీరారెడ్డి తెలిపారు. ఆలేరు కాంగ్రెస్ అభ్యర్థి బీర్ల ఐలయ్య, యుగ తులసీ పార్టీ నుంచి కందడి మహిపాల్‌రెడ్డిలు నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారికి అందజేశారు. నియోజకవర్గంలో మొదటి నామినేషన్‌ను యుగ తులసీ పార్టీ అభ్యర్థి మహిపాల్‌రెడ్డి దాఖలు చేయగా.. రెండవ నామినేషన్ కాంగ్రెస్ అభ్యర్థి బీర్ల అయిలయ్య మొదటి సెట్‌ను యాదగిరిగుట్ట ఎంపీపీ చీర శ్రీశైలం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఈరసరపు యాదగిరి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు దుంబాల వెంకట్‌రెడ్డితో కలిసి ఆర్ఓ వీరారెడ్డికి అందించారు.


యాదగిరిగుట్ట: ఆర్ఓకు నామినేషన్ పత్రాలు అందజేస్తున్న మహిపాల్ రెడ్డి

**రిటర్నింగ్ కార్యాలయం ఎదుట భారీ బందోబస్తు**

**ఆలేరురూరల్** : ఆలేరులోని రిటర్నింగ్ అధికారి కార్యాలయం వద్ద ఏసీపీ శివరారెడ్డి ఆధ్వర్యంలో భారీ బందోబస్తు ఏర్పాటు ఏర్పాటు చేశారు. పరిసర ప్రాంతాల్లో 144 సెక్షన్ అమల్లో ఉండడంతో సమీపంలోకి ఎవరిని అనుమతిండం లేదు. 100 మీటర్ల పరిధిలోకి అనుమతించకుండా కట్టుదిట్టమైన భద్రత, సీసీ కెమెరాలు ఏర్పాట్లు చేశారు. ర్యాలీలు, ఆర్ఓ కార్యాలయానికి వంద మీటర్ల దూరంలోనే నిలిపి వేస్తున్నారు. అభ్యర్థులకు సహాయం పొందడానికి ఆర్ఓ కార్యాలయం ఎదుట హెల్ప్ డెస్కు అందుబాటులో ఉంచారు. నామినేషన్ల వేసే అభ్యర్థితో పాటు రిటర్నింగ్ కార్యాలయంలోకి నలుగురిని మాత్రమే అనుమతించారు. రిటర్నింగ్ అధికారి కార్యాలయంలోకి సెల్ పోన్ కూడా అనుమతించ లేదు. ఎలక్షన్ రూల్స్ ప్రతి ఒక్కరూ పాటించాలని కోరారు. నామినేషన్లు ప్రక్రియ సజావుగా జరిగేందుకు రాజకీయ పార్టీల అభ్యర్థులు, ప్రతినిధులు సహకరించాలన్నారు. శుక్రవారం నుంచి 10వ తేదీ వరకు ఆయా పార్టీల నుంచి ఎమ్మెల్యే అభ్యర్థులు నామ పత్రాలు దాఖాలు చేయనున్నారు.


భువనగిరి : ఆర్డీఓ కార్యాలయం ఎదుట బందోబస్తు నిర్వహిస్తున్న పోలీసులు

## కాంగ్రెస్ అధికారంలోకి వస్తే కరెంటు కష్టాలు

- ప్రభుత్వ విప్ గొంగిడి సునీత

**యాదగిరిగుట్ట రూరల్:** కాంగ్రెస్ అధికారంలోకి వస్తే కరెంటు కష్టాలు తప్పవని ప్రభుత్వ విప్, ఆలేరు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గొంగిడి సునీత అన్నారు. మండలంలోని మైలార్‌గూడెం, వంగపల్లి, రామాజీపేట, చిన్నకందుకూరు, పెద్దకందుకూరు, తాళ్లగూడెం, బాహుపేట, మర్రిగూడెం, మహబూబ్‌పేట, చొల్లేరు గ్రామాల్లో శుక్రవారం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..కాంగ్రెస్ అధికారంలోకి వస్తే కరెంట్ కోతలు, రైతుల ఆత్మహత్యలే మిగులుతాయన్నారు. బీఆర్ఎస్ పార్టీతోనే తెలంగాణలో గతంలో ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి జరిగిందన్నారు. కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రతీ ఒక్కరికి లబ్ధి చేకూరాయన్నారు. కాంగ్రెస్ నాయకులు ఎన్నికల ముందు రైతు బంధు వేయవద్దని అంటున్నారని ఓట్లు అడగడానికి వస్తే నిలదీయాలన్నారు. మరోసారి కారు గుర్తుకు ఓటు వేసి తనని ఆశీర్వదించాలని ఓటర్లను కోరారు. ఆయా కార్యక్రమాల్లో జెడ్పీటీసీ తోటకూరి అనురాధ, మండల అధ్యక్షుడు కర్రె వెంకటయ్య, ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గడ్డమీది రవీందర్ గౌడ్, పీఏసీఎస్ చైర్మన్ ఇమ్మడి రాంరెడ్డి, బీఆర్ఎస్ జిల్లా నాయకులు వంటేరు సురేష్ రెడ్డి, సర్పంచ్‌లు తోటకూరి బీరయ్య, మొగిలిపాక తిరుమల, ఆరె స్వరూప, కుండె పద్మ, మదర్ డెయిరీ డైరెక్టర్ కందాల అలివేల, మాజీ ఎంపీపీ గడ్డమీది స్వప్న, జిల్లా ఉపసర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు రేపాక స్వామి, మచ్చ లక్ష్మీనారాయణ, ఎంపీటీసీ రేపాక మౌనిక, మండల యూత్ అధ్యక్షులు ఎండీ అజ్జు, బీసీ సెల్ మండల అధ్యక్షులు కవిడె మహేందర్, బొట్టు రాజు గౌడ్, రాజీవ్ గౌడ్, అనిల్ గౌడ్, క్రిష్ణస్వామి, రఘుపతి, రమేష్, నర్సింహులు, కృష్ణ, వెంకటయ్య, శ్రీను, రమేష్ పాల్గొన్నారు.


యాదగిరిగుట్టరూరల్ : చిన్నకందుకూరులో ఓటు అభ్యర్థిస్తున్న ప్రభుత్వ విప్ గొంగిడి సునీత

**గొంగిడి సునీతను మూడోసారి గెలిపించాలి**

**ఆత్మకూరు(ఎం)** : ఆలేరు బీఆర్ఎస్ అభ్యర్థి గొంగిడి సునీతను మూడోసారి అధిక మెజార్టీతో గెలిపించాలని మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు శుక్రవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ యాస కవిత, రైతు సమితి మండల కోఆర్డినేటర్ యాస ఇంద్రారెడ్డి, నాయకులు కోరె వెంకన్న, నాతి రాజు, ఎండీ అజిమోద్దీన్, ఎలందర్, పంజాల కృష్ణమూర్తి, సోలిపురం అరుణ, తవిటి లక్ష్మి పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి శూన్యం

- డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి

**యాదగిరిగుట్ట:** కాంగ్రెస్ పాలనలో జరిగిన అభివృద్ధి శూన్యమని, రాష్ట్రం ఏర్పడిన తర్వాత బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లలో రాష్ట్రాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసిందని డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి అన్నారు. యాదగిరిగుట్ట పట్టణంలో శుక్రవారం తుర్కపల్లి మండలం ఏబీవీపీ జిల్లా యూత్ కార్యదర్శి కట్కూరి గణేష్, యువజన నాయకులు రొయ్యల మధుసూదన్, గౌడ సంఘం మండల అధ్యక్ష, ఉపాధ్యక్షులు కొక్కొండ నర్సింహులు, పాముల నర్సింహులు, బొమ్మలరామారం మండలం కంచల్‌తండాకు చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు ధీరావత్ శ్రీనివాస్, సురేష్, అమ్రు, సక్రు, ఆలేరు పట్టణంలోని 11వ వార్డుకు చెందిన అరిగె చంద్రశేఖర్, బొమ్మెల కిరణ్, గుడుకుంట్ల ప్రవీణ్, జవ్వాడి శివకుమార్‌తో పాటు పలువురు నాయకులు బీఆర్ఎస్‌లో చేరారు. ఆయా కార్యక్రమాల్లో ఆయా మండలాల అధ్యక్షులు పిన్నపురెడ్డి నరేందర్‌రెడ్డి, పోలగాని వెంకటేష్‌గౌడ్, ఎంపీపీ చిమ్ముల సుధీర్‌రెడ్డి, సెక్రటరీ జనరల్ గుర్రాల లక్ష్మారెడ్డి, గ్రామశాఖ అధ్యక్షులు ధీరావత్ సుమన్, 11వ వార్డు కౌన్సిలర్ జూకంటి శ్రీకాంత్, బంద్రు లక్ష్మణ్, మాజీ ఎంపీటీసీ తలారి శ్రీను, జిల్లా నాయకులు గుడిపాటి కర్ణాకర్‌రెడ్డి, మాజీ ఏఎంసీ డైరెక్టర్ బద్దు నాయక్, తునికి రామారావు, జూకంటి పెద్ద ఉప్పలయ్య, చిన్న ఉప్పలయ్య పాల్గొన్నారు.

## యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తా

- బీజేపీ అభ్యర్థి గూడూరు నారాయణ రెడ్డి

**భువనగిరి** : తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే భువనగిరిలో ఐటీ పరిశ్రమ స్థాపనకు కృషి చేస్తానని.. నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తానని బీజేపీ అభ్యర్థి గూడూరు నారాయణరెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని సావర్కర్ చౌరస్తా, హౌసింగ్ బోర్డు కాలనీ, ఎల్‌బీనగర్, బహర్‌పేటలో ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భువనగిరిలో బీజేపీ పార్టీకు ఓటు వేసి భారీ మేజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పాశం భాస్కర్, కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడమటి జగన్‌మోహన్‌రెడ్డి, నర్ల నర్సింగ్‌రావు, ఉమాశంకర్‌రావు, మాయ దశరథ, పంచెద్దుల బలరాం, కౌన్సిలర్లు రత్నపురం బలరాం, జనగాం కవితానర్సింహ చారి, విజయ్‌కుమార్, నల్లమాస సుమ వెంకటేశ్వర్లు, బొర్ర రాకేష్, విజయభాస్కర్‌రెడ్డి, సుర్వి లావణ్య, పట్నం కపిల్, పుల్ల శివ, భిక్షపతి, శ్రీశైలం, వైజయంతి, ఉడుత భాస్కర్ పాల్గొన్నారు.

**ఎమ్మెల్యేగా గెలిపిస్తే ప్రజా సేవ చేస్తా**

**భూదాన్‌పోచంపల్లి** : ప్రజలు ఆదరించి గెలిపిస్తే ప్రజా సేవ చేస్తానని బీజేపీ అభ్యర్థి గూడూరు నారాయణరెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణ కేంద్రంలోని భద్రావతి కాలనీ, మాధవనగర్ కాలనీలో ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. చేనేత కార్మికులను కలిసి కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. అనంతరం పట్టణ కేంద్రంలో పార్టీ ఎన్నికల కార్యాలయాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు దోర్నాల సత్యం, మండల అధ్యక్షుడు మేకల చొక్కారెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ చిక్క కృష్ణ, చేనేత సెల్‌రాష్ట్ర కన్వీనర్ ఎన్నం శివకుమార్, నాయకులు చింతల రామకృష్ణ, రాచకొండ కృష్ణ, నోముల గణేశ్, గంజి బస్వలింగం, ఏలే శ్రీనివాస్, రమేశ్, డబ్బీకార్ సాహేశ్, శివ, సత్యనారాయణ, సుశీల, శేఖర్, అండాలు, జయమ్మ, పద్మ, రజిత పాల్గొన్నారు.


భువనగిరి : దండం పెట్టి ఓటు అభ్యర్థిస్తున్న గూడూరు నారాయణరెడ్డి

## సబ్బండ వర్గాల అభ్యున్నతే కేసీఆర్ ధ్యేయం

- జెడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్య గౌడ్

**బొమ్మలరామారం** : సబ్బండ వర్గాల అభ్యున్నతే కేసీఆర్ ధ్యేయమని మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు బూడిద భిక్షమయ్యగౌడ్ అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం జెడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి, కల్లూరి రామచంద్రారెడ్డిలతో కలసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ రైతు వ్యతిరేకని రైతు బంధు ఆపడానికి కుట్రలు చేస్తుందన్నారు. కాంగ్రెస్‌ను నమ్మితే వ్యవసాయానికి మూడు గంటల కరెంటే దిక్కవుతుందన్నారు. రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధి నోచుకునేలా ఆలేరు గడ్డపై గొంగిడి సునీత, రాష్ట్రంలో కేసీఆర్ హ్యాట్రిక్స్ సాధించేందుకు పార్టీ శ్రేణులు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చిమ్ముల సుధీర్ రెడ్డి, వైస్ ఎంపీపీ శోభ చంద్రమౌళి, పీఏసీఎస్ చైర్మెన్ గూదే బాల్ నర్సింహ్మ, మండల పార్టీ అధ్యక్షులు వెంకటేష్‌గౌడ్, సెక్రటరీ జనరల్ గుర్రాల లక్ష్మారెడ్డి, వేముల సురేందర్ రెడ్డి, కట్టా శ్రీకాంత్ గౌడ్, జూపల్లి భరత్, బోనంకూర మల్లేష్,కుక్కదువ్వ ఉపేందర్, బండి మహేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

**రైతుబంధు పథకం సృష్టికర్త కేసీఆర్**

**రాజాపేట** : రైతుబంధు పథకం సృష్టికర్త సీఎం కేసీఆర్ అని మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్య గౌడ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడు గంటల కరెంటు ఇచ్చే కాంగ్రెస్ కావాలో.. 24 గంటల నాణ్యమైన విద్యుత్ అందించే బీఆర్ఎస్ ప్రభుత్వం కావాలో రైతులో ఆలోచించుకోవాలని అన్నారు. యాదగిరిగుట్ట నుంచి రాజాపేట మీదుగా సింగారం వరకు ఉన్న డబుల్‌రోడ్డు రెన్యూవల్ పనులు వెంటనే పూర్తి చేయాలని సంబంధిత అధికారులతోపాటు కేటీఆర్‌కు ఫోన్ ద్వారా సమాచారం అందించి వెంటనే పనులు పూర్తిచేయాలని కోరారు. సమావేశంలో పార్టీ మండల అధ్యక్షుడు రాజిరెడ్డి, జెడ్పీటీసీ గోపాల్ గౌడ్, నాయకులు గొల్లపల్లి రాంరెడ్డి, భాస్కర్ గౌడ్, తిరుమలేష్, వీరేషం, భిక్షపతి గౌడ్, లక్ష్మణ్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.


బొమ్మలరామారం : ప్రచారం చేస్తున్న మాజీ ఎమ్మెల్యే భిక్షమయ్యగౌడ్, జెడ్పీ చైర్మన్ సందీప్‌రెడ్డి

### బీఆర్ఎస్ నాయకుల ఇంటింటి ప్రచారం

**మోత్కూరు** : మండలంలోని పనకబండ గ్రామంలో ఆ పార్టీ అధ్యక్షుడు రమేష్ శుక్రవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే అభ్యర్థి గాదరి కిశోర్‌కుమార్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షుడు లోతుకుంట స్వామి, బత్తిని తిరుమలేష్, మండల యూత్ ప్రధాన కార్యదర్శి బొటిక ధనుంజయ్, మత్స్యగిరి, అంజయ్య, ఎస్.సతీష్, యాదగిరి, నర్సింహ పాల్గొన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గాదరి కిశోర్‌కుమార్‌ను గెలిపించాలని కోరుతూ బీఆర్ఎస్ యువజన నాయకుడు దాసరి తిరుమలేష్ శుక్రవారం ఇందిరానగర్‌లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్‌వీ మున్సిపాలిటీ ప్రధాన కార్యదర్శి నరేష్, నవీన్, మల్లేష్, స్వామి, డి.నర్సింహ, డి.కనకయ్య, సత్తయ్య, సైదులు, వినోద్‌కుమార్, మనోహర్, బి.సాయిబాబా పాల్గొన్నారు.

### వాహనాల తనిఖీ

**ఆత్మకూరు(ఎం):** మండల కేంద్రంలోని కప్రాయపల్లి వద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్టు వద్ద వాహనాల తనిఖీ కొనసాగుతుంది. శుక్రవారం ద్విచక్ర వాహనాలను, ఆర్టీసీ బస్సులను, కార్లను తనిఖీ చేశారు. ఆర్టీసీ బస్సులో ప్రయాణికుల బ్యాగులను తనఖీ చేశారు. ఎస్ఎస్‌టీ టీమ్ అధికారి జనార్దన్ రెడ్డి, కానిస్టేబుల్ ప్రేమలత తదితరులు ఉన్నారు. చెక్ పోస్టు వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. తనిఖీ బృందం అధికారులు సీసీ నిఘాలో తనిఖీలు నిర్వహిస్తున్నారు.


ఆర్టీసీ బస్సులో తనిఖీలు చేస్తున్న పోలీసులు

## బీఆర్ఎస్‌తోనే గ్రామాల అభివృద్ధి సాధ్యం

**భువనగిరి రూరల్** : బీఆర్ఎస్ పార్టీతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమని బీఆర్ఎస్ అభ్యర్థి పైళ్ల శేఖర్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని హన్మాపూర్ గ్రామంలో బీఆర్ఎస్ రాష్ట నాయకుడు చింతల వెంకటేశ్వర్‌రెడ్డితో కలిసి ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి కారుగుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ప్రచారంలో వైస్ ఎంపీపీ ఏనుగు సంజీవరెడ్డి, కృష్ణ, పార్టీ జిల్లా నాయకులు కుతాడి సురేష్, వల్లపు విజయ్, ఎలిమినేటి మహేందర్‌రెడ్డి, గండబోయిన బాలరాజు తదితరులు పాల్గొన్నారు. మండలంలోని అనంతరం గ్రామానికి చెందిన కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షుడు సింగిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బొబ్బల మీనా రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ పల్లెపాటి నరసింహ, పోల రాములు శుక్రవారం బీఆర్ఎస్ పైళ్ల శేఖర్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు జనగాం పాండు, సర్పంచ్ చిందం మల్లిఖార్జున, సామల వెంకటేష్, బొట్టు మల్లేశం, ర్యాకల శ్రీనివాస్, మాజీ సర్పంచ్ విఠల్ రఘురామాయ్య, కళ్లెం సుజాత, లావణ్య పాల్గొన్నారు.

**హ్యాట్రిక్ విజయం సాధిస్తా**

**భూదాన్‌పోచంపల్లి** : భువనగిరి ఎమ్మెల్యేగా హ్యాట్రిక్ విజయం సాధిస్తానని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పైళ్ల శేఖర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని గౌస్‌కొండ గ్రామానికి చెందిన జిట్టా అనుచరుల, ఇంద్రియాల గ్రామం నుంచి పలువురు నాయకులు ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఆయా కార్యక్రమాల్లో బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు వాకిటి బాల్‌రెడ్డి, నాంపల్లి రవీందర్‌రెడ్డి, గొంగిడి వెంకట్‌రెడ్డి, గుర్రం బాల్‌రెడ్డి, దేవయ్య, బాల్‌రెడ్డి, మాజీ సర్పంచ్ బండి కృష్ణ, మాధవరెడ్డి, యాదగిరి పాల్గొన్నారు.


పార్టీలో చేరిన వారితో బీఆర్ఎస్ అభ్యర్థి పైళ్ల శేఖర్ రెడ్డి

**పైళ్ల శేఖర్ రెడ్డిని గెలిపించాలని ప్రచారం**

**భూదాన్‌పోచంపల్లి** : పైళ్ల శేఖర్ రెడ్డిని గెలిపించాలని కోరుతూ బీఆర్ఎస్ అభ్యర్థి పైళ్ల శేఖర్ రెడ్డి సతీమణి పైళ్ల వనిత శుక్రవారం మండలంలోని వంకమామిడి గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ మాడ్గుల ప్రభాకర్ రెడ్డి, జెడ్పీటీసీ కోట పుష్పలత మల్లారెడ్డి, వైస్ ఎంపీపీ వెంకటేశ్‌యాదవ్, భూపాల్‌రెడి పాల్గొన్నారు.

**వలిగొండ** : పైళ్ల శేఖర్‌రెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కుమార్తె పైళ్ల మన్వితారెడ్డి శుక్రవారం మండలంలోని సంగెం గ్రామంలో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో పైళ్ల రాజవర్ధన్‌రెడ్డి, సురకంటి వెంకట్‌రెడ్డి, పనుమటి మమత, కేసరి రాంరెడ్డి, గూడూరు శ్రీధర్‌రెడ్డి పాల్గొన్నారు.

### ఎన్నికల నిబంధనలను అతిక్రమిస్తే కఠిన చర్యలు

**వలిగొండ** : ఎన్నికల నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవు అని రామన్నపేట సీసీసీఐ మోతీరాం అన్నారు.శుక్రవారం మండల కేంద్రంలో కేంద్ర బలగాలతో వలిగొండ మెయిన్ రోడ్డులో కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించుకోవాలన్నారు. పోలీసులకు ప్రజలు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎస్సై లు ప్రభాకర్, నాగరాజు, శ్రీకాంత్ రెడ్డి,ఏ ఎస్సైలు శ్యామ్ సుందర్ రెడ్డి,జాఫర్ పాల్గొన్నారు.

**ఎన్నికలకు సహకరించాలి**

**రాజాపేట** : ఎన్నికలకు ప్రజలు సహకరించాలని ఎస్ఐ సుధాకర్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో కేంద్ర బలగాలతో కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా పలు సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు.


వలిగొండలో కవాతు నిర్వహిస్తున్న పోలీసులు

### తెలంగాణలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే


యాదగిరిగుట్ట : కండువాలు కప్పి ఆహ్వానిస్తున్న బీర్ల అయిలయ్య

**యాదగిరిగుట్ట** : కాంగ్రెస్ పార్టీతోనే ఆలేరు అభివృద్ధి సాధ్యమని ఆ పార్టీ నియోజవర్గ అభ్యర్థి బీర్ల అయిలయ్య అన్నారు. శుక్రవారం గుండాల మండలం నూనెగూడెం గ్రామానికి చెందిన యాదవ సంఘం సభ్యులు, రాజాపేట మండలం జాల, బొమ్మలరామారం మండలం మునిరాబాద్, మర్యాల, తుర్కపల్లి మండలం గోపాల్‌పురం, యాదగిరిగుట్ట పట్టణంలోని గుండ్లపల్లికి చెందిన వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు స్థానికంగా కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు తదితరులు ఉన్నారు.

**బీర్ల అయిలయ్యను గెలిపించాలని ప్రచారం**

**గుండాల** : మండలంలోని రామారం గ్రామంలో ఆలేరు కాంగ్రెస్ అభ్యర్థి బీర్ల అయిలయ్యను అధిక మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ నాయకులు శుక్రవారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆరు గ్యారంటీ పథకాలపై ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో ఈరసరపు భిక్షపతి, మచ్చ నాగిరెడ్డి, కన్నెబోయిన యాదగిరి, కొండా లక్ష్మణ్, కొండల్ రెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

### ఆరు గ్యారెంటీ స్కీంలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

**మోటకొండూర్:** కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారెంటీ స్కీంలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆ పార్టీ మండల అధ్యక్షుడు సంజీవరెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో పార్టీ మండల స్థాయి ముఖ్యకార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో పచ్చిమట్ల మదార్‌గౌడ్, నెమ్మాణి సుబ్రమణ్యం, వంగపల్లి మహేందర్, పైళ్ల విఠల్‌రెడ్డి, బోయిని ఝాన్సీ, అనంతుల నవీన్‌రెడ్డి, బాల్ద రామకృష్ణ, వంగాల మల్లేష్ గౌడ్, భూమండ్ల అశోక్, జుకంటి మధు పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### వాటర్ ప్లాంట్ ప్రారంభం

**భువనగిరి రూరల్** : మండలంలోని తాజ్‌పూర్ గ్రామంలో ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు సామల వెంకటేష్ తన సొంత డబ్బులతో ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్‌ను శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో యువజన నాయకులు ర్యాకల శ్రీనివాస్, సర్పంచ్ బొమ్మరపు సురేష్, గ్రామ శాఖ అధ్యక్షుడు రేకల శ్రీనివాస్, సందీప్, బొమ్మరపు కొండలు, సారిక కిరణ్, రమేష్, నాగయ్య, ఉడుత రాజు, నరసింహ, గుల్లని రాజు, రాంపల్లి మల్లేశం , దేవుని భాస్కర్, కోట గోవర్ధన్ పాల్గొన్నారు.

## బీఆర్ఎస్, కాంగ్రెస్‌లను ఓడించాలి

**చౌటుప్పల్** : బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలను ఓడించాలని మాజీ ఎంపీ బూర నర్సయ్యగౌడ్ అన్నారు. శుక్రవారం దండుమల్కాపురం గ్రామంలోని శ్రీఆంథోళ్ మైసమ్మ దేవాలయం వద్ద ప్రచార రథాలకు చలమల్ల కృష్ణారెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ గంగిడి మనోహర్ రెడ్డితో తూప్రాన్‌పేట నుంచి దామెర గ్రామం వరకు బైకు ర్యాలీ నిర్వహించారు. దామెరలోని క్యాంపు కార్యాలయంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ బీజేపీకి 307 బూత్‌లు, 100 శక్తి కేంద్రాల ఇన్‌చార్జ్‌లే ఆయువుపట్టు అన్నారు. కార్యకర్తలు మీడియా, సోషల్ మీడియా, దేశ రాజకీయాల వైపు చూడొద్దన్నారు. స్థానికంగా జరుగుతున్న ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని కష్టపడి పని చేయాలన్నారు. బీసీ ముఖ్యమంత్రి అభ్యర్థిగా ప్రకటించిన దమ్ము బీజేపీదేనన్నారు. నియోజకవర్గంలో బీజేపీ జెండా ఎగురవేయాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యుడు దోనూరి వీరారెడ్డి, ఎరెడ్ల శ్రీనివాస్‌రెడ్డి, మునుగోడు అసెంబ్లీ కన్వీనర్ దూడల భిక్షంగౌడ్, రమనగోని శంకర్, సుధాకర్ రెడ్డి, ఊడుగు వెంకటేష్, శ్రీధర్‌బాబు, బాతరాజు సత్యం, రమేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.


ప్రచారంలో పాల్గొన్న బూర నర్సయ్యగౌడ్, గంగిడి మనోహర్‌రెడ్డి, చలమల్ల కృష్ణారెడ్డి

## ఆలేరు గడ్డపై బీజేపీ జెండా ఎగురవేస్తాం

**యాదగిరిగుట్ట** : ఆలేరు గడ్డపై బీజేపీ జెండాను ఎగురవేస్తామని ఆ పార్టీ ఆలేరు ఎమ్మెల్యే అభ్యర్థి పడాల శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం ఆయన యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహస్వామి వారిని కుటుంబ సభ్యులు, కార్యకర్తలతో కలిసి దర్శించుకున్నారు. అనంతరం శ్రీనివాస్ మాట్లాడారు. రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రాబోతుందన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్‌లు ప్రజలకు చేసింది ఏమి లేదన్నారు.

**బీజేపీతోనే సుస్థిర పాలన**

**తుర్కపల్లి** : బీజేపీతోనే సుస్థిర పాలన ప్రజలకు అందుతుందని బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి పడాల శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో బీజేపీ మండల అధ్యక్షుడు లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో ముఖ్యనాయకుల సమావేశం నిర్వహించారు. సమావేశంలో మండల అధ్యక్షులు, ముఖ్యనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న పడాల శ్రీనివాస్

**ఆలేరురూరల్** : ఆలేరు బీజేపీ అభ్యర్థి పడాల శ్రీనివాస్ గెలుపొందాలని కోరుతూ కొనుపాక గ్రామంలోని సోమేశ్వర ఆలయంలో శుక్రవారం బీజేపీ మండల అధ్యక్షుడు దూసరి రాఘవేంద్ర పూజలు చేశారు. కార్యక్రమంలో మిట్టపల్లి భాస్కర్, అంకం రాజు, శ్రీనివాస్, రాజు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌కు ప్రజాదరణ పెరుగుతోంది:కుంభం

**భువనగిరిటౌన్** : కాంగ్రెస్‌కు ప్రజాదరణ పెరుగుతోందని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం అభ్యర్థి కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. శుక్రవారం వివిధ పార్టీలకు చెందిన నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో ఎండీ. తాజుద్దీ న్, కొండ రాము, ఎండీ ఆఫీజ్, అంజాద్, షఫీ, వసీం, ఖాజా, జావేద్, తౌఫిక్, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

పట్టణంలోని సింగన్నగూడెంలో కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి కుమార్తె కుంభం కీర్తిరెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో పట్టణశాఖ అధ్యక్షుడు వెంకటేశం పాల్గొన్నారు.

**గ్యారంటీ స్కీంలను ప్రజలకు వివరించాలి**

**వలిగొండ** : కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారంటీ స్కీంలను ప్రజలకు వివరించాలని భువనగిరి కాంగ్రెస్ అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. మండలంలోని వెలవర్తి, మొగిలిపాక, కెర్చిపల్లిలో శుక్రవారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అంతకు ముందు ఎంపీటీసీ కుందారపు యశోద కొమురయ్య ఆధ్వర్యంలో జిట్టా బాలకృష్ణారెడ్డి యువసేన సభ్యులు, పట్టణ అధ్యక్షుడు కంకల కిష్టయ్య ఆధ్వర్యంలో పలువురు యువకులు అనిల్ కుమార్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో ఎంపీపీ నూతి రమేష్,వాకిటి అనంతరెడ్డి, బొల్ల శ్రీనివాస్, కుంభం విద్యాసాగర్ రెడ్డి, కుంభం వెంకట్ పాపిరెడ్డి, చిలుగురి సతిరెడ్డి,కాసుల వెంకన్న, కంకల శ్రీను, కూర వెంకన్న తదితరులు పాల్గొన్నారు.


వలిగొండ : కాంగ్రెస్‌లో చేరినవారికి కండువాలు కప్పుతున్న అనిల్ కుమార్ రెడ్డి

**భూదాన్‌పోచంపల్లి** : కాంగ్రెస్ అభ్యర్థి కుంభం అనిల్‌కుమార్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ మండలంలోని పెద్దగూడెం గ్రామంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ మాజీ చైర్మన్ పక్కీరు మల్లారెడ్డి, పక్కీరు నర్సిరెడ్డి, కందాడి యాదిరెడ్డి, గట్టు రాంరెడ్డి, ఎస్.శ్రీధర్‌రెడ్డి, తవిటి తిరుమలేశ్ పాల్గొన్నారు.